# క్రొత్త కాపరులకు శిక్షణనిచ్చేవారికి మార్గదర్శక సూత్రాలు

Download P-T studies freely from www.Paul-Timothy.net.

**ప్రార్థన:** ప్రియమైన దేవా, క్రొత్త కాపరులకు నీ వాక్యమునుండి తగిన శిక్షణ నివ్వడానికి, నీవు వారికిచ్చిన మందలను సరిగ్గా సంరక్షించగలుగునట్లుగా వారిని తీర్చిదిద్దాడానికి సహాయం చేయండి.




తమ మందలకు పరిశుద్ధాత్ముని శక్తితో పరిచర్య చేయడానికి వారికి సహాయం చేయండి.
మా ప్రభువును రక్షకుడైన యేసుపేరట వేడుకుంటున్నాం. ఆమెన్!

### మార్గదర్శక సూత్రం–1 : క్రొత్త కాపరులకు మూడు విధానాలలో శిక్షణ ఇవ్వండి.

పాఠం బోధించడం, ఆచరణాత్మక శిక్షణ నివ్వడం మరియు మాదిరిగా ఉండడం అనే మూడు అంశాల మధ్య సమతుల్యత పాటించండి.


యేసు మరియు అపొస్తలులు చేసినట్టుగా క్రొత్త కాపరుల సహవాసాలు ఫలించి అభివృద్ధి పొందేలా మూడు శిక్షణా విధానాలలో ఆరోగ్యవంతమైన సమతుల్యతను పాటిస్తూ క్రొత్త కాపరులకు శిక్షణ ఇవ్వండి.

**మొదటి పద్ధతి :** కాపరులకొరకు మాదిరి నైపుణ్య విధానాలు



వారంలో మిగిలిన రోజులలో క్రొత్త నాయకులకు, కాపరులకు మెళకువలు బోధించండి.

**రెండవ పద్ధతి :** చిన్న చిన్న గుంపులలో శిక్షణనివ్వండి.



తన సంఘం ఏవిధంగా ఉందో చెప్పే ప్రతి అభ్యర్థి నివేధికను మీరు వినగల్గునట్లు చిన్న చిన్న గుంపులు ఏర్పరచండి. తర్వాత దేవుని వాక్యాన్ని ప్రతి సహవాసానికి అన్వయించండి. తాము మరియు తమ సంఘం రాబోయే వారమంతా ఏంచేయబోతున్నదో ప్రణాళిక తయారుచేసుకోవడానికి శిక్షణలో ఉన్న కాపరులకు సహాయం చేయండి.

**మూడవ పద్ధతి :** పెద్ద పెద్ద సహవాసాలలో ప్రసంగాలు చేయండి.



అప్పుడప్పుడు వారికి సెమినార్లు నిర్వహించండి.

**ఈ మూడు పద్ధతులను వివరంగా పరిశీలిద్దాం:**

**మొదటి పద్ధతి:** కాపరులుగా విధులు నిర్వహించడంలోని నైపుణ్యాన్ని మరియు మెళకువలను శిక్షణలో ఉన్న కాపరులకు బోధించాలి.

ఎలా నిర్వర్తించాలో వారికి ఇంకా తెలియని విషయాలను అంటే కాపరిగా సభ్యులపట్ల కనపర్చవలసిన శ్రద్ధతో కూడిన పరామర్శవంటి అంశాలను యేసు మరియు అపొస్తలులు స్వయంగా చేసిచూపించినట్టుగా మీరు కూడా వారికి ఆచరణ ద్వారా చూపించాలి. వారు బోధిస్తున్న ప్పుడు స్పష్టపరుస్తున్నప్పుడు మరియు వివిధ సమస్యలపై సలహాలిస్తున్నప్పుడు తమ శిష్యులకు ఈ విషయాలన్ని నేర్పించారు.

కేవలం ఆరాధన సమయంలోనే కాక మీరు వారమంతా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నప్పుడు ఆచరణలో ఈ విషయాలన్ని నేర్పించాలి. బోధకుడు తన సంఘ సభ్యులను దర్శిస్తున్నప్పుడు శిష్యున్ని వెంటబెట్టుకొని వెళ్ళవచ్చు లేదా శిష్యుడు తన సహవాసంలోని సభ్యులను దర్శించడానికి వెళ్తున్నప్పుడు అతని వెంట వెళ్ళవచ్చు. అతని సహవాసంపట్ల ఎలాంటి శ్రద్ధ తీసుకోవాలో తెలియజేయవచ్చు.

**రెండవ పద్ధతి:** చిన్న గుంపులకు లేదా చిన్న సహవాసాలకు స్థానికంగానే శిక్షణ నివ్వండి.

శిక్షణలో ఉన్న కాపరులు 2–5గురు సభ్యులుగల చిన్నచిన్న గుంపులుగా కూడుకునేలా చూడండి. సభ్యుల సంఖ్య తక్కువగా ఉండడం వల్ల మీరు ప్రతి ఒక్కరి పట్ల శ్రద్ధ చూపించగల్గుతారు. శిక్షణలో ఉన్న ప్రతి కాపరి తన సహవాసంలోని సభ్యుల అవసరతలు, వారి అధ్యాత్మిక స్థాయి, వారు చేపడుతున్న కార్యక్రమాలు మొదలైన అంశాలతో కూడిన నివేదిక ఇచ్చినప్పుడు మీరు ప్రతి ఒక్కరిని శ్రద్ధగా వినగలుగుతారు గనుక ఆయా సహవాసాల అవసరతలేమిటో వాటిని తీర్చడానికి గల అవకాశాలేమిటో మీరు సూచించగల్గుతారు. వాటిని ఆచరణలో పెట్టడంలో ఆయా కాపరులకు తోడ్పడగలుగుతారు. అందుకే ఒక సమయంలో ఒక్కరిద్దరు లేదా గరిష్ఠంగా ముగ్గురుమాత్రమే కూడుకొనేలా చూడాలి.

**మూడవ పద్ధతి:** అన్ని సంఘాలకు వర్తించే సాధారణ సత్యాలను పెద్దపెద్ద సమావేశాలలో బోధించండి.

వీలైనప్పుడు ఒక ప్రాంతానికి చెందిన కాపరులందరిని ఒక చోట సమావేశపరిచి అన్ని సంఘాలకు అవసరమైన సత్యాలను కాపరులెలా బోధించాలో వారికి వివరించండి. అందరికీ వర్తించే ప్రాథమిక విషయాలను బోధించండి.

**మీ ప్రణాళికలు ఇక్కడ వ్రాయండి**

దయచేసి, సహాయం కొరకు దేవున్ని ప్రార్థించి, మూడు రకాల బోధనలలో యేసు మరియు అపొస్తలులు ఎలా సమతుల్యతను పాటించారో ఆవిధంగానే మీరు కూడా ఈ మూడు అంశాలను తగుపాళ్ళలో మేళవించి తయారు చేసుకొన్న ప్రణాళికలను ఇక్కడ వ్రాయండి.

.........................................................................................................................................

.....................................................................................................................................

.....................................................................................................................................

.....................................................................................................................................

## మార్గదర్శక సూత్రం - ౨. శిక్షణపొందుతున్న కాపరి నడిపించే సహవాసంలో లోపించిన అంశాలను బోధించగల అధ్యయనాలు ఎంపిక చేసికొనుట.

మీకు శిక్షణనిస్తున్న బోధకున్నిగానీ లేదా మీ కో-ఆర్డినేటర్‌ను గాని అడిగి, పౌలు-తిమోతి అధ్యయనాల విషయసూచికను తీసుకొండి.


- శిక్షణనిచ్చే బోధకులు మరియు శిక్షణపొందే కాపరులు చిన్నచిన్న గుంపులుగా కూడి విషయసూచిక నుండి అధ్యాయన పాఠాలను ఎన్నుకోవాలి.
- వివిధ పరిచర్యల జాబితా మరియు వాటికి సంబంధించిన పౌలు-తిమోతి అధ్యయన పాఠాలు క్రింద ఇవ్వబడ్డాయి. వాటి నుండి తగిన పాఠాలను ఎలా ఎన్నుకోవాలో అభ్యాసం చేయండి. మీ సహవాసంలో ఏ అంశమైతే లోపించిందో లేదా ఏ విషయంలో మీ సహవాసం అభివృద్ధిచెందవలసి ఉందో, దానికి ఎదురుగా ఉన్న [ ] లో ✓ గుర్తు నుంచండి.

### వివిధ పరిచర్యలు మరియు నమూనా అధ్యయనాలు

| పరిచర్యలు<br>*(ఒక సంఘము చేపట్టాలని క్రొత్తనిబంధన సూచించే కార్యక్రమాలు)* | క్రొత్త కాపరులకు నమూనా అధ్యయనాలు<br>*(ఒక్కొక్క పరిచర్యలో ఇవ్వబడిన అనేక పాఠాల నుండి కేవలం ఒక్కపాఠం మాత్రమే నమూనాగా ఇక్కడ ఇవ్వబడింది)* |
|---|---|
| [ ] శిక్షణనిచ్చే వారికి మరియు శిక్షణ పొందే వారికి పౌలు-తిమోతి అధ్యయన పాఠాల పరిచయం. | శిక్షణ నిచ్చేవారికి మార్గదర్శక సూత్రాలు *AOf* |
| [ ] నిశ్చయత, నడిపింపు మరియు దర్శించుట | భయాన్ని మరియు అవమానాన్ని అధిగమించుట *A2a* |
| [ ] బైబిల్ సమీక్ష, వివరణ మరియు అన్వయించుట | ఆదికాండము మరియు మూలపురుషులు *P2a* |
| [ ] సంఘ స్థాపన, సహవాసాలను అభివృద్ధిపర్చుట. | క్రొత్త సంఘాలను, సహవాసాలను లేదా బైబిల్ అధ్యయన బృందాలను స్థాపించుట *C7a* |
| [ ] శిష్యులను తయారు చేయుట, యేసుకు లోబడుట. | మన గొప్పరాజైన యేసుకు లోబడుట *F3a* |
| [ ] సౌవార్తీకరణ, బాప్తీస్మం మరియు రక్షణ | శక్తితో యేసుకొరకు సాక్ష్యమిచ్చుట *P5a* |
| [ ] ఇచ్చుట మరియు గృహ నిర్వాహకత్వం లేదా జవాబు దారీతనం. | బర్నబా-ఒక దాతృత్వం గల దాత, *G1a* |
| [ ] క్రీస్తులో ఎదుగుట, రూపాంతరము చెందిన స్వభావం | వ్యక్తిత్వ రూపాంతరం మరియు యేసును పోలిన స్వభావం *C1a* |
| [ ] గొప్ప ప్రాముఖ్యత కలిగిన చారిత్రాత్మక సంఘటనలు | క్రైస్తవం యొక్క చరిత్ర-మొదటి 400 సంవత్సరాలలో *H4a1* |
| [ ] ప్రేమ, కుటుంబ జీవితం, ఇతరులకు పరిచర్య చేయుట, సహవాసం | ఇతరులకు సహాయపడడం ద్వారా కనికరాన్ని చూపుట *L4a* |
| [ ] మిషన్స్ - వేరువేరు సంస్కృతుల ప్రజల మధ్య పనిచేయుట | నిర్లక్ష్యం చేయబడిన ప్రజల వద్దకు మిషనెరీలను పంపించుట *S2a* |
| [ ] నిర్వహణ మరియు నాయకత్వం | దేవుడిచ్చిన ఆత్మవరాలతో పరిచర్యచేయుట *S6a* |
| [ ] ప్రార్థన, విశ్వాసం మరియు స్వస్థత | యేసు నామంలో స్వస్థత *H2a* |
| [ ] వాక్యానుసారంగా బోధించుట మరియు కథచెప్పే సామర్థ్యం | పిల్లలకు వాక్యానుసారంగా బోధించండి *T1a* |
| [ ] నాయకులకు శిక్షణనిచ్చుట, ఉపదేశకులుగా తీర్చిదిద్దుట. | యేసు మరియు పౌలువలె క్రొత్త నాయకులను తయారుచేయండి *T3a* |
| [ ] ఆరాధన, ప్రభు సంస్కారం ప్రత్యేక పండుగలు. | అహరోను మరియు ఇతర ఆరాధన నాయకులు *W2a* |

ఒక మంచి శిక్షకుడు విశ్వాసులు ఏర్పరచుకొన్న క్రొత్త సహవాసాలను నడిపించేవారిని ఎన్నుకొని వారికి తగిన శిక్షణనిస్తాడు. తమ తమ సహవాసాలలో ఏ అంశాలలోనైతే ఇంకా లోపాలున్నాయో, ఏ అంశాలలో అభివృద్ధి అవసరముందో ఆ అంశాలలో క్రొత్త కాపరులు తమ సహవాసాలను మెరుగుపర్చుకొనే విధంగా అతడు సహాయం చేస్తాడు. (తీతు 1:5) సహవాసాలలో ఏ అంశాలలో లోపాలున్నాయో తెలుసుకోవడానికి ముందుగా క్రొత్త కాపరులు తమ సహవాసాలలోని సభ్యులు ఏం చేస్తున్నారో ఇంకా ఏం చేయడం ప్రారంభించలేదో చెప్పగా మీరు శ్రద్ధగా వినాలి.

**కాపరులకు శిక్షణనిచ్చే మనం, ఎవరికి శిక్షణ నిస్తున్నామో వారి మాటలను ముందు శ్రద్ధగా, జాగ్రత్తగా వినాలి.**



- పౌలు–తిమోతి శిక్షణా విధానం ఒక వరుస విధానంకాదు. అంటే ప్రతి విద్యార్థి ఒకేపాఠంతో ప్రారంభించి, వరుసగా అవేపాఠాలు చదివే పద్ధతి కాదు. కాని అందుబాటులో ఉన్న అధ్యయన పాఠాలనుండి అవసరాలకు తగిన పాఠాలను ఎన్నుకొని ప్రాధాన్యతా క్రమంలో ఎవరికి తగిన అంశాలను వారు అధ్యయనం చేయడం పౌలు–తిమోతి అధ్యయన పాఠాల విధానం. వివిధ రకాలైన అంశాలను వాటికి తగిన సమాచారాన్ని మరియు ప్రాముఖ్యతను ప్రజల అవసరాలను తగినట్టుగా బోధకులు అందించాలని యేసు మత్తయి 13:52లో చెప్పాడు. "అందువలన పరలోక రాజ్యములో శిష్యుడుగా చేరిన ప్రతి శాస్త్రియు (బోధకుడు) తన ధన నిధిలోనుండి క్రొత్త పదార్థములను, పాత పదార్థములను వెలుపలికి తెచ్చు ఇంటి యజమానుని పోలియున్నాడని వారితో చెప్పెను".
- ప్రతి అధ్యయనంలో క్రొత్త కాపరుల కొరకు ఒక పాఠం మరియు అదే అంశంపై పిల్లలకు మరొక పాఠం ఉంటాయి.

**మీ ప్రణాళికలను ఇక్కడ వ్రాయండి**

మీ పరిచర్యలో మీకు సహాయకునిగా ఉండడానికి గానీ లేదా మరొక క్రొత్త సహవాసాన్ని కాపరిగా నడిపించడానికి గానీ మీరు ఎవరికి శిక్షణ నివ్వాలనుకొంటున్నారు?

..........................................................................................................................................

మీరు శిక్షణ నివ్వాలనుకొంటున్న వ్యక్తి ముందుగా తన కుటుంబాన్ని ఆ తర్వాత క్రీస్తు కొరకు తాను సంపాదించిన వారిని నడిపించడానికి మీ శిష్యునికి ఎలా సహాయపడతారు?

..........................................................................................................................................

..........................................................................................................................................


..........................................................................................................................................

..........................................................................................................................................

ఒకవేళ మీరే ఎవరి దగ్గరైనా శిష్యరికం చేస్తున్నట్టయితే లేక శిక్షణపొందుతున్నట్టయితే పై జాబితాలో మీరు ✔ గుర్తుతో గుర్తించిన అంశాలేమిటో వారికి చూపించండి. అప్పుడు తగిన పాఠాలను ఇచ్చి మీకు తగిన శిక్షణనివ్వడానికి మీ శిక్షకునికి వీలౌతుంది.

మీరు ఎన్నుకొన్న పరిచర్యకు సంబంధించిన పాఠం యొక్క గుర్తింపు సంఖ్య ఏమిటి? (పాఠం పేరు తర్వాత పాఠం సంఖ్య ఇవ్వబడుతుంది.)


## మార్గదర్శక సూత్రం - 3. దేవుని వాక్యంలో శిక్షణకు ఎంత ప్రాముఖ్యత ఇవ్వబడిందో అంతే ప్రాముఖ్యత మీరు కూడా ఇవ్వండి



శిక్షణనిచ్చే విషయంలో యేసు మరియు పౌలు మనకు మాదిరిగా నిలిచారు. నాయకులకు శిక్షణ నివ్వడంలో వారు పాటించిన విషయాలనే మనం మార్గదర్శక సూత్రాలుగా పాటిస్తాం. క్రొత్త కాపరులు నెలలో ఒకటి లేదా రెండు సార్లు తమకు శిక్షణనిస్తున్న శిక్షకున్ని కలుసుకోవాలి. ఆ శిక్షకుడు వారు చెప్పేదంతా శ్రద్ధగా విని, వారి సహవాసాలలో లోపాలేమిటో గుర్తిస్తాడు. ఆ తర్వాత వాక్యాన్ని బోధించడంలోనూ సహాయపడతాడు.

- శిక్షణ పొందడం లేదా తీర్చిదిద్దబడడం అనేది ప్రధానంగా క్రొత్త కాపరులనుద్దేశించినదే. అనుభవజ్ఞులైన, పరిణితిచెందిన కాపరులు అప్పుడప్పుడు సెమినార్లలో పాల్గొనడం ద్వారా ఇంకా ఎక్కువగా నెర్చుకోవచ్చు. ఒకవేళ వారు ఏదైనా ప్రత్యేకమైన సమస్యను ఎదుర్కొంటున్నట్లయితే ఆ విషయంలో ఉపదేశకులైన వారి సలహాలను వారు తీసుకోవచ్చు.
- సాధారణంగా ఒక కాపరి, తానుగానీ లేదా తన సంఘం గాని స్థాపించిన క్రొత్త సహవాసం యొక్క కాపరికి శిక్షణనిస్తాడు. 2 తిమోతి 2:2
- శిక్షణనిచ్చే వ్యక్తి పెద్ద వయసువాడై, అపారమైన అనుభవం గలిగిన వాడై ఉండాలన్న నియమేమీ లేదు. తాను శిక్షణనిస్తున్న వ్యక్తికన్నా ఒక నెల ముందుగా పరిచర్య ప్రారంభించిన వాడైనా ఫర్వాలేదు. నిజానికి అటువంటి వారే ఎక్కువ న్యాయం చేయగలుగుతారు. ఎందుకంటే తాను శిక్షణనిస్తున్న వ్యక్తి యొక్క భావాలను, అవసరాలను మరియు సమస్యలను అతడు బాగా అర్థం చేసుకోగలుగుతాడు. అవసరమైతే అతడు అధిక అనుభవమున్న మరొక బోధకున్ని కలుసుకొంటూ తగిన సలహాలను తీసుకొంటూ శిక్షణా కార్యక్రమాన్ని కొనసాగించవచ్చు. ఆవిధంగా శిక్షణా కార్యక్రమం గొలుసు కట్టులా కొనసాగించబడవచ్చు.

పౌలు–తిమోతి అధ్యయనాల సహాయంతో శిక్షణ నివ్వడం చాలా సులభం. క్రొత్త సహవాసాలకు అవసరమైన అంశాలమీద తగిన పాఠాలను వారికి అందిస్తే (క్రొత్త) కాపరులు క్రొత్త కాపరులకు శిక్షణనివ్వగలుతారు. పౌలు–తిమోతి అధ్యయనాలను పోలిన ఇతర పాఠాలను కూడా ఉపయోగించవచ్చు). వాటిని మీ శిక్షనార్థుల భాషలోకి తర్జుమా చేయండి. ఈ శిక్షణా కార్యక్రమం సాధారణంగా తాత్కాలికమైనదే అంటే కొద్ది సమయం వరకే. క్రొత్త విశ్వాసులతో ఏర్పడిన క్రొత్త సహవాసాలను నడిపించే క్రొత్త కాపరులు “శిశువుల మంద” యొక్క బాల నాయకులవంటివారు వారికి ఎప్పుడూ ఏదో ఒక విషయంలో తర్ఫీతు అవసరమౌతూనే ఉంటుంది. అంటే అప్పుడే పుట్టిన శిశువులకు వెంటనే తీర్చవల్సిన కొన్ని అవసరాలుంటాయి. వారు ఎదుగుతున్నకొద్దీ అవసరాలు మారుతాయి, పుట్టగానే మనం తీసుకొనే జాగ్రత్తలు ఆ తర్వాత అవసరం లేకపోయినా వేరే విషయాలలో మన సంరక్షణ మరియు జాగ్రత్త అవసరమౌతుంది. అలాగే క్రొత్త కాపరులు ఎదుగుతూ పరిణితి చెందుతున్నప్పుడు ఒక్కొక్క సమయంలో ఒక్కొక్క విషయంలో తర్ఫీతు అవసరమౌతుంది.



- క్రొత్త కాపరులకు లేదా క్రొత్త నాయకులకు శిక్షణ నివ్వడానికి చాలా సమయం వెచ్చించవల్సి వస్తుంది. అందువల్లనే పెద్ద సహవాసాలకు అప్పుడప్పుడు భోధనాసభలను నిర్వహించవలసిన అవసరముంది. తిమోతి మరియు తీతు అనబడే యౌవనస్తులకు తండ్రిప్రేమవంటి ప్రేమతో శ్రద్ధతో శిక్షణనివ్వడానికి పౌలు చాలా సమయం వెచ్చించాడు. వారు ఎదిగి పరిణితి చెంది తర్వాత అంత తరుచుగా తర్ఫీతు అవసరంలేకపోయింది. అప్పుడు వారు ఇతరులకు శిక్షణనిచ్చేలా పౌలు వారిని ఇతర సంఘాలకు పంపించాడు.
- తిమోతి మరియు తీతులకు పౌలు ఇచ్చిన శిక్షణ ఒక పరిపూర్ణ స్థాయికి చేరిన తర్వాత వారు పౌలు నుండి నేర్చుకున్న దానిని ఇతర నాయకులకు అందిస్తూ శిక్షణాకార్యక్రమాన్ని కొనసాగించారు. క్రొత్తగా జన్మించిన శిశువులకు అవసరమైనట్టుగా క్రొత్త నాయకులు మరియు క్రొత్త సంఘాలు క్రొత్త నిబంధన నిర్దేశించ స్థాయికి ఎదిగేంత వరకు వారికి కూడా శిక్షణ అవసరము.

**మీ ఉద్దేశాలను, ప్రణాళికలను ఇక్కడ వ్రాయండి**

మీరు ఎవరికి శిక్షణ నివ్వడం ప్రారంభిస్తారు? ఎందుకు?

..........................................................................................

ఎప్పుడు ప్రారంభిస్తారు? ............................................................

## మార్గదర్శక సూత్రం 4. ఎవరో ఒకరికి మీరు జవాబుదారుగా ఉండండి ఇతరులుకూడా జవాబుదారులుగా ఉండేలా చూడండి.

దేవుని పరిచర్యలో ఉన్న నాయకులు ఇతర నాయకులకు జవాబుదారులుగా ఉండాలి. మీరు మరియు మీతోటి నాయకులు ఒకరి పరిచర్యలనొకరు పరీక్షించుకోవాలి అయితే అది ఒకరిమీద ఒకరు పెత్తనం చలాయించడానికి కాదు గాని పరిచర్యను అభివృద్ధి పరచడంలో ఒకరికొకరు సహాయపడేందుకే అయి ఉండాలి.

ఒకరినొకరు ప్రేమించినప్పుడు అటువంటి జవాబుదారీతనం అందరికీ సంతోషాన్నిస్తుంది.

అప్పుడప్పుడు ఇతర నాయకులను కలుసుకొని మీరు ఏంచేసారో ఏం చేస్తున్నారో చెప్పాలి. ఇతర నాయకులు మీ నాయకత్వాన్ని మీ పరిచర్యను పరిశీలించే అవకాశం ఇవ్వకుండా మీ నాయకత్వంలో మాత్రమే పరిచర్యను కొనసాగించడం నిర్లక్ష్యంతో కూడిన ప్రమాదకరమై పాపమౌవుతుంది.

పౌలు తన పరిచర్య ప్రారంభంలో యెరూషలేంలోని సంఘనాయకులకు జవాబుదారుగా ఉన్నాడు. (గలతి 2:1-2)

ఆ తర్వాత పౌలు మరియు బర్నబా తమ చర్యలన్నింటిని అంతియొకయలోని సంఘానికి తెలియజేశారు. ఎందుకంటే ఆ సంఘమే వారిని ఇతర జనాలలోకి పంపించింది. (అ॥కా॥3:1-3 మరియు 14:26-28).

మీరు మరియు ఇతర నాయకులు ఒకరినొకరు సరిదిద్దుకోవాలి. (కొలస్సి 3:16) తమ తప్పులను ఒకరితోఒకరు ఒప్పుకోవాలి. (యాకోబు 5:16) ఇతర నాయకుల సలహాలను మరియు విమర్శలను వినాలి.

కాపరులందరికి అటువంటి పర్యవేక్షణ అవసరం. దానివల్ల ప్రతి కాపరి తన పరిచర్య వాక్యానుసారంగా ఉన్నదోలేదో నిర్ధారించుకొంటాడు. దానివల్ల మీలో నాయకత్వ లక్షణాలు వృద్ధి చెందుతాయి మరియు విశ్వాసుల మీద స్వార్థపూరితంగా గాయపరిచే విధానంలో పెత్తనం చెలాయించుకుండా ఉంటారు.

**మీ ప్రణాళికలు ఇక్కడ వ్రాయండి.**

మీకు ఎవరు శిక్షణనిస్తారు?

..........................................................................................


మీరు వారిని ఎంత తరుచుగా కలుసుకుంటారు? ............................................................

మీకు శిక్షణ నిచ్చేవారు ఎవరూలేకపోతే, పౌలు-తిమోతి అధ్యయన పాఠాలను ఉపయోగించే ఎవరినైనా సంప్రదించి ఆ ఏర్పాట్లు చేసుకొండి. ఒకవేళ అటువంటి వారెవరు మీకు దొరకకపోతే మీరే శిక్షణ గొలుసును ప్రారంభించండి. 2 తిమోతి 2:2లో పౌలు తిమోతికి చెప్పినట్టుగా మీరే ఇతరులకు శిక్షణనివ్వడం మొదలు పెట్టండి.

# మార్గదర్శక సూత్రం -5. అభివృద్ధిచెంది విస్తరించడానికి దేవునివాక్యంలోని మార్గదర్శక సూత్రాలను అనుసరించండి.

యేసు చెప్పిన విధానాలలో శిష్యులను తయారు చేయడానికి అపొస్తలులు ఎక్కడైతే ప్రయత్నించారో అక్కడ సంఘాలు అభివృద్ధిచెంది, సంఖ్యలో విస్తరించాయి. కాపరులు యేసు ఆజ్ఞలకు విధేయులై సంఘాలకు పునాదులు వేసినప్పుడు దేవుడు అదే విధానంలో ఈరోజు కూడా పనిచేస్తాడు. యేసు మరియు అయన అపొస్తలుల వలె మీరు మీ సొంత సంఘానికి బోధిస్తూ క్రొత్త సంఘాల నాయకులకు శిక్షణ నివ్వాలి. ఉదాహరణకు పౌలు తిమోతికి శిక్షణనిచ్చాడు. అతడు కొందరు విశ్వాసులకు శిక్షణనిస్తే వారు మరికొందరికి శిక్షణనిచ్చారు. (2 తిమోతి 2:2) ఫలితంగా ఎన్నో క్రొత్త సంఘాలు ఏర్పడ్డాయి.

యేసు మరియు ఆయన అపొస్తలులు దైనందిన జీవితంలోని వివిధ పరిస్థితులలో శిష్యుల వ్యక్తిత్వాలను తీర్చిదిద్దడం ద్వారా నాయకులను వేగంగా తయారుచేశారు. క్రొత్త క్రొత్త సహవాసాలు ఎంత వేగంగా ఏర్పడతాయో అంతే వేగంగా క్రొత్త నాయకులను తయారుచేయడం ఈ విధానంలోనే వీలౌవుతుంది. ఎందుకంటే ఒకకాపరి తాను లేదా తన సంఘం ప్రారంభించిన క్రొత్త సహవాసాలకు తర్ఫీతు నిస్తాడు గనుక.



ఒక అనుభవజ్ఞుడైన కాపరి తన విధులలో స్వయంగా మాదిరిగా ఉంటూ తాను పరిచర్యచేస్తున్న విశ్వాసులకు దేవుని వాక్యాన్ని అన్వయిస్తూ నడిపిస్తున్నప్పుడు క్రొత్త కాపరులు అతన్ని జాగ్రత్తగా గమనిస్తారు మరియు అతన్ని అనుకరించడానికి ప్రయత్నిస్తారు (1 కొరింథి. 11:1)

తనరాజ్యంలో అభివృద్ధిచెందడం మరియు విస్తరించడం అనేది మొక్కలను పోలి ఉంటుందని యేసు చాలా గట్టిగా చెప్పాడు. మనం ఒక విత్తనాన్ని మంచి నేలలో నాటితే అది నూరింతలు ఫలిస్తుంది (మార్కు 4)

శిక్షణ పొందుచున్న ప్రతి నాయకుడు ఇతర నాయకులకు శిక్షణ నిచ్చేలా చూడండి దానివల్ల సహవాసాలు స్వతహాగా విస్తరిస్తాయి. శిక్షణ సౌవార్తీకరణతో పాటు ముందుకు సాగుతుంది. పట్టుదలతో కూడిన ప్రార్థన, సౌవార్తీకరణ మరియు దేవుని సహాయంతో మీరు నాయకులను మరియు సహవాసాల సంఖ్యను వృద్ధిచేయగలరు.



స్వీకరించే స్వభావంగల వ్యక్తులతో పనిచేయడానికి ప్రయత్నించండి. ఎవరైనా సువార్త వినడానికి తిరస్కరిస్తే మన పాదాల దుమ్ము అక్కడ దులిపి వెళ్ళిపొమ్మని యేసు ఆజ్ఞాపించాడు. అంటే మనం ఇల్లు మార్చి అక్కడినుండి వెళ్ళిపోవాలని కాదు గాని దేవుడు సిద్ధపరిచిన వారిని వెతుకుతూ మనం వెళ్ళాలని మనకు సూచిస్తుంది. సాధారణంగా పేదవారు దేవుని సువార్తను త్వరగా అంగీకరిస్తారు.

యేసు మరియు ఆయన అపొస్తలులను అనుసరించి శిక్షణనిచ్చే విధానం శక్తివంతమైనది. మరియు సహవాసాలు విస్తరించేలా చేసేది. రిలే పరుగు పందెంలో ఒకరు ఇంకొకరికి అందించే బంతివలె ఇతరులకు సులభంగా అందించగల కొన్ని సత్యాలను మరియు ఆచారాలను ఒక "ప్యాకేజి" వలె యేసు అపొస్తలులకు ఇచ్చాడు.

శిక్షకుని (శిక్షణ ఇస్తున్న వ్యక్తికి) మరియు శిక్షణార్థికి (శిక్షణ తీసుకుంటున్న వ్యక్తికి) మధ్యగల పరస్పర ప్రేమ మరియు శ్రద్ధలతో కూడిన సంబంధాన్ని దేవుడు ప్రభావవంతమైన నాయకులను తయారుచేయడానికి మరియు సహవాసాల సంఖ్యను విస్తరింపచేయడానికి వాడుకుంటాడు.

ఒక మంచి శిక్షకుడు క్రొత్త నాయకులకు శిక్షణనిచ్చేటప్పుడు వారు సులభంగాను, వేగంగానూ అనుకరించగల పద్దతులను ఉపయోగిస్తాడు. దానివల్ల వారు తిరిగి మరి కొంత మంది కొత్త కాపరులను తయారుచేస్తారు. బోధించేసమయంలో నమూనాలు లేదా బోధనోపకరణాలు ఉపయోగించవలసివస్తే మీ శిష్యులవద్ద లేని పరికరాలను ఉపయోగించకండి.

శిక్షణనివ్వడం లేదా నాయకులను తీర్చిదిద్దడం అనేది ఒక గొలుసు మాదిరిగా ఒకరినుండి ఒకరికి సంక్రమించినట్టుగా వాక్యంలో కనబడుతుంది. ఒకరు శిక్షణ నిచ్చిన వారు మరికొంత మందికి శిక్షణనివ్వడం వారు తిరిగి శిక్షణ నివ్వడం.... ఇలా కొనసాగింది. కొన్ని ఉదాహరణలు :

**యిత్రో** మోషేకు శిక్షణ నిచ్చాడు.

**మోషే,** యెహోషువకు మరియు ఇశ్రాయేలీయుల పెద్దలకు శిక్షణనిచ్చాడు. నిజానికి క్రొత్తగా ప్రతిపాదించబడిన నాయకుల నిమిత్తమే దేవుడు పది ఆజ్ఞలను ఇచ్చాడు. ప్రజలకు నాయకత్వం వహించడం సంరక్షించి నడిపించడం చిన్న చిన్న గుంపులలో అంటే పదేసిమంది ఉన్న గుంపులలో జరిగింది (నిర్గ.18–20 అధ్యా.)

**యెహోషువా** ఇతర సైన్యాధికారులను తయారుచేశాడు.

**దెబోరా** బారాకును నాయకునిగా తయారు చేసింది. ఫలితంగా బారాకు దేవునికొరకు ఒక గొప్ప విజయాన్ని యుద్ధంలో సాధించాడు.

**ఏలీ** సమూయేలుకు శిక్షణనిచ్చాడు.

**సమూయేలు** సౌలుకు మరియు ఇశ్రాయేలీయుల అతి గొప్ప రాజైన దావీదుకు శిక్షణనిచ్చాడు.

**అహితోపెలు** మరియు ప్రవక్తయైన నాతానులు కూడా దావీదు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దారు.

**దావీదు** తన సైన్యాధిపతులకు మరియు అధికారులకు శిక్షణనిచ్చి ఇశ్రాయేలు దేశాన్ని బలోపేతం చేశాడు.

**దావీదు** తన కుమారుడైన సొలొమోనును కూడా తీర్చిదిద్దాడు.

**సొలొమోను** షేబదేశపు రాణికి శిక్షణనిచ్చాడు. ఆమె దేవుని ఆజ్ఞలను సామెతల రూపంలో చెప్పిన అతని జ్ఞానాన్ని తన వెంట తీసుకుని ఆమె దేశానికి వెళ్ళింది.

**ఏలియా** ప్రవక్త ఎలిషా ప్రవక్తను తయారుచేశాడు.

**ఎలీషా** ప్రవక్త రాజైన యెహోయాషుకు మరియు ఇతరులకు శిక్షణనిచ్చాడు.

**దానియేలు** రాజైన నెబకద్నెజరు వ్యక్తిత్వాన్ని సానబట్టాడు. ఆ తర్వాత ఆ చక్రవర్తి దేవుని ముందు తన్నుతాను తగ్గించుకొన్నాడు.

**మొర్దెకై** ఎస్తేరు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాడు.

**ఎస్తేరు** రాజైన అహష్వరోషు వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసింది. దాని పర్యావసానంగా అతడు దేవుని ప్రజలను విడుదల చేశాడు.

**యేసు** తన పన్నెండుగురు శిష్యులకు శిక్షణ నిచ్చాడు.

**శిష్యులు** మొట్టమొదటి క్రైస్తవ సంఘాలను స్థాపించారు.

**పౌలు** తీతు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాడు. తిమోతికి మరియు ఇతరులకు కూడ శిక్షణనిచ్చాడు.

**తిమోతి** ఎఫఫ్రాకు మరియు 'ఇతర విశ్వాసులకు' శిక్షణ నిచ్చాడు.

**ఎఫఫ్రా** మరియు ఆ ఇతర విశ్వాసులు మరికొంత మందికి శిక్షణనిచ్చారు. (2 తిమోతి 2:2) అది ఒక శృంఖల చర్యలా వ్యాపించి ఆసియా ఖండంలో అనేక సంఘాలు స్థాపించబడడానికి కారణమయ్యింది.

**ఫిలిప్పు** ఐతియోపీయుడైని అధికారికి శిక్షణ నిచ్చాడు. ఆ అధికారి క్రీస్తు నంగీకరించి ఆ అరణ్యంలోనే బాప్తీస్మం పొందాడు.

**అకుల మరియు ప్రిస్కిల్లలు** అపొల్లోకు శిక్షణ నిచ్చారు. ఫలితంగా మెరుగైన పరిచర్య జరిగింది మరియు క్రొత్త సహవాసాలు స్థాపించబడ్డాయి.

**మీ ప్రణాళికలను వ్రాయండి**

సాంప్రదాయకమైన తరగతి గది పద్ధతి కంటె మరి ఏ ఇతరమైన విధములో జనులకు నీవు ఒకవేళ చదువు చెప్పనట్లయితే, అప్పుడు దయచేసి, ఒక నిముషము ప్రార్థించుము మరియు నీకు సహాయపడునట్లు ప్రభువును అడుగుము.

ఒకవేళ పాఠంతో పాటు ఆచరణాత్మక శిక్షణనిచ్చే సామర్థ్యంగానీ లేదా సమయంగానీ మీకు లేనట్టయితే ఆ బాధ్యతను ఎవరికి అప్పగించాలో తెలియజేయమని దేవున్ని అడగండి. అప్పుడు మీ సహవాసంలోని విశ్వాసులు యేసు మరియు అపొస్తలులు ఇచ్చినటువంటి శిక్షణను పొందగలుగుతారు.


2 తిమోతి 2:2ను అనుసరించి ఒక వ్యక్తి ఏకకాలంలో శిక్షణ తీసుకొంటూ శిక్షణార్థిగాను, మరొకరికి శిక్షణనిస్తూ శిక్షకునిగానూ ఉండవచ్చు. ఈ విధానంవల్ల మీ సహవాసం మరియు ఇతర సహవాసాలు వేగంగా అభివృద్ధి చెంది విస్తరిస్తాయి, క్రొత్త నాయకులు తయారవుతారు మరియు క్రీస్తు కొరకు ఒక మహోద్యమం నిర్మితమౌతుంది. మీరు ఎవరికైతే శిక్షణనిస్తున్నారో వారు తిరిగి ఇతరులకు శిక్షణనిచ్చేలా చూడండి. ఒకవేళ మీకు తెలిస్తే వారు శిక్షణ నివ్వవలసిన వ్యక్తుల పేర్లు వ్రాయండి. ఒకవేళ మీకింకా తెలియకపోతే దయచేసి కనుక్కోండి.

......................................................................................................................................

మీకు సహాయకులుగా ఉంటూ ఇతర క్రొత్త కాపరులకు శిక్షణనివ్వగల వారి పేర్లను వ్రాయండి.

......................................................................................................................................

## మార్గదర్శక సూత్రం– 6. వివాహితులు తమ భార్యబిడ్డలను ప్రేమించి వారి పట్ల శ్రద్ధ వహించాలి.



ఎవరైనా విశ్వాసి తన ఇంటి వారిని పట్టించుకోకుండా వారిని అలక్ష్యంచేస్తే అతడు అవిశ్వాసికన్నా చెడ్డవాడవుతాడని పౌలు హెచ్చరించాడు (1 తిమోతి 5:8)

ఒక నిజమైన కాపరి తన సంరక్షణ బాధ్యతను తన స్వంత కుటుంబంతోనే ప్రారంభిస్తాడు.

కొంత మంది కాపరులు ఇతరులతో మరి ఎక్కువగా సమయం గడుపుతూ భార్యబిడ్డలను అలక్ష్యం చేయడంవల్ల ఎన్నో సహవాసాలు మరియు కుటుంబాలు ఇబ్బందుల పాలవుతాయి.

**మీ ప్రణాళికలను వ్రాయండి**

మీ భార్యబిడ్డలపట్ల, ఇంటివారిపట్ల సరియైన శ్రద్ధ తీసుకుంటున్నారని నిర్ధారించుకోవడానికి మీరేం చేస్తారు?

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

......................................................................................................................................

## మార్గదర్శక సూత్రం – 7. శిక్షణ పొందుతున్నవారు దేవుని వాక్యంలో సువార్తాన్ని కనుగొనాలి.



ప్రతి కాపరి నిరాసక్తంగా వినేవాడుగాగానీ లేదా కేవలం పుస్తకాలుచదివేవాడుగాగానీ, ఉండకుండా ఆసక్తితో చురుకుగా నేర్చుకొనేవానిగా ఉండడానికి సహాయం చేయండి. ప్రతి చిన్న విషయాన్ని మరెవరో తనకు బోధించేంత వరకు ఎదురు చూడకుండా తన సహవాసానికి అవసరమైన సత్యాలను తానే స్వయంగా కనుగొనాలి.

ఒక విద్యార్థి తనంతటతాను స్వయంగా నేర్చుకోగల విషయాలను బోధించకండి.

తాను మరియు తన సంఘ ఏం చేయాలని దేవుడు కోరుతున్నాడో ఆలోచించి తెలుసుకోవడానికి సహాయపడే ప్రశ్నలడగండి. శిక్షణ పొందుతున్న కాపరి తన బైబిల్‌లో కనుక్కోవలసిన విషయాలను పౌలు – తిమోతి అధ్యయనాలు సూచిస్తాయి.

## మార్గదర్శక సూత్రం – 8. శిక్షణా సమయంలో ఐదు విషయాలను పాటించండి.

ఆ ఐదు ప్రాముఖ్యమైన విషయాలేవంటే ప్రార్థన, వినడం, ప్రణాళికలు రూపొందించుకోడం, సమీక్ష మరియు వివిధ పనులు నిర్దేశించడం.

**1. శిక్షణా కార్యక్రమానికి ముందు, శిక్షణ సమయంలో మరియు శిక్షణా కార్యక్రమం ముగిసిన తర్వాత ప్రార్థించండి.**

కార్యక్రమం ప్రారంభించే ముందు, ప్రతి ఒక్కరిని నడిపించమని దేవున్ని ప్రార్థించండి.

శిక్షణా సమయంలో ఏదైనా ప్రశ్న లేదా సమస్య ఎదురైనప్పుడు, లేదా ఏదైనా నిర్ణయం తీసుకోవల్సివచ్చినప్పుడు లేదా మరే సందర్భమైనా మీకు ప్రత్యేకమైన శక్తి మరియు జ్ఞానం అవసరమైనప్పుడు ప్రార్థించండి.

కార్యక్రమం ముగిసేటప్పుడు మీరు రూపొందించుకున్న ప్రణాళికలను ఆచరణలో పెట్టడానికి మీకు మరియు మీ సహవాసానికి శక్తినివ్వమని దేవున్ని అడగండి.

**2. శిక్షణ తీసుకొంటున్న ప్రతి ఒక్కరు చెప్పే విషయాలను వినండి. ప్రతి ఒక్కరు తాము మరియు తమ సంఘం ఏంచేస్తున్నారో వివరించాలి.**

విజయాలను మరియు వైఫల్యాలను వివరించమని క్రొత్త కాపరులను కోరండి.

అంతకు ముందు సమావేశంలో వారు రూపొందించుకొన్న ప్రణాళికలను వారి నివేదికలతో పోల్చండి.

**3. ప్రతి ఒక్కరి "పనిచేయు క్షేత్రంను" గూర్చి ప్రణాళిక తయారుచేయండి.**

రాబోయే వారంలో లేదా నెలలో తాను మరియు తన సహవాసంవారు ఏంచేయబోతున్నారో ఆలోచించి కార్యక్రమం తయారుచేసుకోవడానికి ప్రతి కాపరికి సహాయం చేయండి.

తమ సహవాసానికి ఏ అవసరాలు ఉన్నాయని కాపరి చెప్పాడో వాటికి తగిన కార్యక్రమాలను రూపొందించండి.

తన సహవాసంతో ఏయే అంశాలను చేయడానికి క్రొత్త కాపరి అంగీకరిస్తాడో వాటన్నింటిని కాగితంపై వ్రాయండి. మళ్ళీమళ్ళీ తలఎత్తే సమస్యలపై సమయాన్ని వృధా చేయకండి. ఎప్పటికప్పుడు క్రొత్త కార్యక్రమాలను రూపొందించుకొండి.

సాతాను కలిగించే సమస్యలకు స్పదించడం ద్వారా వానితో కలిసి నాట్యంచేయకండి. మీ సహవాసం ఇంకా ప్రారంభించని కార్యక్రమాలను ప్రారంభించే ప్రయత్నంచేయండి. ఏ విషయాలలో ఇంకా బలహీనంగా ఉన్నారో వాటిని బలపర్చే ప్రయత్నంచేయండి. నిర్మాణాత్మకమైన విషయాలపై దృష్టినిలిపి మీ సహవాసాన్ని కట్టుకోండి.



**"నా సంగీతానికి అనుగుణంగా నాట్యంచేయండి!"**

శిక్షకుడు మరియు శిక్షణార్థి తాము తయారుచేసిన ప్రణాళిక కాపీలను చెరొకటి తమ వద్ద ఉంచుకోవాలి. అవి ఎంత వరకు సాధించగలిగారో తర్వాత సమావేశంలో సరిచూసుకోవాలి.

**4. గత సమావేశంలో నిర్ధేశించిన అధ్యయనాలను ఒకసారి సమీక్షించుకొండి.**

మీ శిష్యుడు వాటిని చదివి ఏం నేర్చుకొన్నాడో అడగండి. అతడు తాను నేర్చుకొన్నది చెప్పాలి.

ఒకవేళ అతడు ఆ పాఠాన్ని సరిగ్గా అర్థం చేసుకోకపోతే మళ్ళీ చదవమని చెప్పండి. అది పూర్తిగా అర్థం చేసుకొనేంత వరకు మరొక పాఠం ఇవ్వకండి.

శిష్యుడు తాను చదివిన దానిని వివరించాలి.

**5. ప్రస్తుత అవసరాలు మరియు పరిచర్య చేయదానికున్న అవకాశాలను బట్టి తగిన పాఠాలను నిర్ధేశించండి.**

శిక్షణ పొందుతున్న వారందరికీ ఒకటే పాఠం నిర్ధేశించకండి. ప్రతి ఒక్కరికి వారి సహవాసం యొక్క అవసరతలు మరియు పరిచర్య చేయడానికి వారికున్న అవకాశాలను బట్టి తగిన పాఠాలను నిర్దేశించండి.

ప్రతి ఒక్కరికి ఒకసారి ఒక పాఠం మాత్రమే ఇవ్వండి. ఒకవేళ చాలా రోజుల వరకు మీరు కలుసుకొనే అవకాశం లేనప్పుడు మాత్రమే ఎక్కువ పాఠాలను ఇవ్వండి.

**పౌలు–తిమోతి అధ్యయనాల విషయసూచికను ఉపయోగించండి. (మార్గదర్శక సూత్రం–2)**

**మీ ప్రణాళికలు ఇక్కడ వ్రాయండి**

మీరు శిక్షణనిచ్చేటప్పుడు పాటించే పై ఐదు అంశాలను వరుసగా క్రింద వ్రాయండి.

1. ...............................................
2. ...............................................
3. ...............................................
4. ...............................................
5. ...............................................

మీరు శిక్షణనిస్తున్న వారి కొరకు పౌలు – తిమోతి అధ్యయనాలను ఎలా సంపాదిస్తారు?

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................

.......................................................................................................................................


# మార్గదర్శక సూత్రం – 9. నేను వెంటనే అన్వయించగల నిశ్చయతను కలిగించే విధానంలో పౌలు – తిమోతి అధ్యయనాలు ఉపయోగించండి

క్రొత్త నాయకుల కొరకు ఉద్దేశించిన ప్రతి పౌలు – తిమోతి అధ్యయన పాఠాలలో మూడు భాగాలుంటాయి.

1. బైబిల్ అధ్యయనం ద్వారా మిమ్మల్ని మీరు సిద్ధపర్చుకొనుట.
2. రాబోయే వారం కొరకు కార్యక్రమాలను రూపొందించుకొనుట.
3. ఆరాధన సమయం కొరకు ప్రణాళిక సిద్ధపర్చుకొనుట.

**1. బైబిల్ అధ్యయనం ద్వారా మిమ్మల్ని మీరు సిద్ధపర్చుకొండి.**

మీరుచేసే పనులకు మరియు వాటిని చేసే విధానాలకు దేవుని వాక్యాన్ని మార్గదర్శిగా ఉపయోగించుకొండి.




కేవలం మీ బోధనవల్ల తృప్తిచెందడం మాత్రమేకాక, మీ బోధన, సౌవార్తీకరణ, నిర్వహణ మరియు ఆరాధన విధానాలకు దేవున్ని వాక్యాన్ని ఆధారంగా తీసుకొండి.

ప్రతి అధ్యయనంలో దేవుని వాక్యంలో కనుగొనవల్సిన అంశాల జాబితా ఉంటుంది. రాబోయే ఆరాధన సమయంలో ఆ అంశాలను గూర్చి మీరు బోధించవచ్చు. అలాగే దేవుని వాక్యంలో కనుగొనాల్సిన అంశాలను గూర్చి మీరు ప్రశ్నలగడవచ్చు.

**2. రాబోయే వారం కొరకు కార్యక్రమాలను రూపొందించుకొండి.**

మీరు మరియు మీ విశ్వాసులు వారమంతా చేయదగిన కార్యక్రమాల జాబితా ప్రతి అధ్యయనంలోనూ ఉంటుంది. మీ సభ్యుల ప్రస్తుత అవసరాలకు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి. మిగిలినవి వదిలేయండి.

ఎన్నుకొన్న వాటిని గూర్చి ఆరాధన సమయంలో వివరించండి. తాముచేసే వివిధ పరిచర్యల ద్వారా విశ్వాసులందరు క్రీస్తు సేవచేసేలా చూడండి.




ఆరాధన సమయంలో వివరించే సందేశం విశ్వాసులను ఆ కార్యక్రమాలలో పాల్గొనేలా చేయాలి. ఒకవేళ ఎవరైనా ఒక సిద్ధాంతం బోధించేటప్పుడు దానిని సరిగ్గా అన్వయించి ఆచరణ విధానాన్ని మరియు దానికి సంబంధించి మనం నిర్వర్తించవల్సిన ధర్మాన్ని లేదా విధిని బోధించనట్టయితే, వారు ఆ వాక్యాన్ని సరిగ్గా బోధించడం లేదన్నమాట (యాకోబు 1:22; ఎఫెసి 2:8-10; 2 తిమోతి 3:16-17)

వారమంతా ఆశీర్వదించునట్లు విశ్వాసులు ఏమి చేయవలెనో ముందుగానే ప్రణాళిక తయారు చేయండి.

- తోటి పనివారితో (గలతీ 5:13)
- ఒకరి కుటుంబానికి ఒకరు దీవెనకరంగా ఉండడానికి (ఎఫెసి 5:21-33; 6:1-4)
- తమ చుట్టూ ఉండే సమాజానికి ఆశీర్వాదకరంగా ఉండడానికి (మత్తయి 5:13-14) మరియు
- ఇతర సంఘాలకు దీవెనకరంగా ఉండడానికి (అ॥కా॥15:41)

**3. రాబోయే ఆరాధన సమయం కొరకు కార్యక్రమాన్ని రూపొందించుకొండి**

మీ విశ్వాసులలో ప్రతి ఒక్కరు అంటే చిన్న పిల్లలు కూడా సామూహిక ఆరాధనలో పాల్గొని తమ ఆత్మవరాలను ఉపయోగించి ఒకరినొకరు బలపర్చుకోవాలి. పిల్లలు బైబిల్ కథలను నాటికలుగా ప్రదర్శించడానికి, కవితలు చెప్పడానికి, కీర్తనల నుండి వచనాలను కంఠస్థంగా చెప్పడానికి మరియు ప్రశ్నలడగడానికి పౌలు – తిమోతి పిల్లల అధ్యయనాలు వారిని సిద్ధపరుస్తాయి.

క్రొత్త కాపరుల చెవులలో సాతాను ఇలా గుసగుసలాడుతాడు "మీ సహవాసం చాలా చిన్నది మీరు క్రమబద్ధమైన ప్రణాళికలు తయారుచేసుకో వల్సిన అవసరంలేదు." ఆ మాటలు విని కాపరులు వివిధ కార్యక్రమాల కొరకు సరిగ్గా సిద్ధపడకుండా సర్వశక్తి గల దేవుని సన్నిధిలోనికి తమ మందను నడిపించడంలో విఫలమైతే, వారు పాపం చేసిన వారవుతారు.



**మీ సహవాసం చాలా చిన్నది. మీరు అంతగా సిద్ధపడవల్సిన అవసరంలేదు హ...హ...హ...**

ఒక పౌలు – తిమోతి అధ్యయనంలో అనేక కార్యక్రమాలు ఇవ్వబడినా, వాటిలో కేవలం మీ సహవాసానికి అవసరమైన వాటినే ఎన్నుకొని కార్యరూపంలో పెట్టండి.

**మీ ఉద్దేశాలు, ప్రణాళికలు ఇక్కడ వ్రాయండి**

మీరు శిక్షణనిస్తున్న వారి కొరకు ఏ కార్యక్రమాలను ఎంపిక చేశారు?

........................................................................................................................

వచ్చేవారపు ఆరాధన సమయం కొరకు మీరు రూపొందించిన కార్యక్రమ ప్రణాళికలేమిటి?

........................................................................................................................

........................................................................................................................

మీరు శిక్షణనిస్తున్నవారు వచ్చే వారపు ఆరాధన సమయం కొరకు ఏ కార్యక్రమ ప్రణాళికను రూపొందించారు?

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

........................................................................................................................

## మార్గదర్శక సూత్రం – 10. తమబోధనా విధానంలో వైవిధ్యం చూపడానికి మీ శిష్యులకు సహాయం చేయండి.

యేసు మరియు ఆయన శిష్యులు రకరకాల బోధనా పద్ధతులను పాటించారు. సంఘంలోని సభ్యులంతా అన్ని కార్యక్రమాలలో పాల్గొనాలని పౌలు కోరాడు. 1 కొరింథి.14:26లో ఇలా వ్రాయబడింది "మీరు కూడి వచ్చినప్పుడు ఒకడు ఒక కీర్తన పాడవలెనని యున్నాడు" "మరియొకడు బోధింపవలెనని యున్నాడు; మరియొకడు తనకు బయలుపరచబడినది ప్రకటన చేయవలెనని యున్నాడు; మరియొకడు భాషతో మాటలాడవలెనని యున్నాడు; మరియొకడు అర్థం చెప్పవలెనని యున్నాడు..."ఈ విధంగా అందరూ సంఘ కార్యకలాపాలలో పాల్గొనడంవల్ల పరిశుద్ధాత్ముడు శక్తివంతంగా పనిచేస్తాడు. ఆరాధన సమయం కొరకు అనేక రకాలైన అభ్యాస కార్యక్రమాలను పౌలు – తిమోతి అధ్యయనాలు అందిస్తాయి.



మీరు సమావేశమైనప్పుడు కుర్చీలు వలయాకారంలోగానీ లేదా అర్థచంద్రాకారంలోగానీ వేసుకొని కూర్చోండి అప్పుడు ఒకరినొకరు చూస్తూ ఒకరి భావాలనొకరు అర్థం చేసుకోగలుగుతారు.

మీరు ప్రశ్నలడిగినప్పుడు మీ శిక్షణలో ఉన్నవారు జవాబులు చెప్పి వాటిని చర్చించడం ద్వారా ఎక్కువగా నేర్చుకోగలుగుతారు.

కేవలం ఒకరిద్దరే ఎప్పుడూ అన్ని విషయాలు మాట్లాడడాన్ని ప్రోత్సహించకండి. అలాంటప్పుడు ఇలా మాట్లాడడండి "ఇప్పటి వరకు అసలు మాట్లాడని వారి మాటలు విందాం. ఎవరు ఏమి మాట్లాడాలనుకున్నా ఏవైనా ఉదాహరణలు చెపప్పాలనుకున్నా లేక ప్రశ్నలడగాలకున్నా నిరంభ్యంతరంగా మాట్లాడండి. అందరికీ తమ అభిప్రాయాలను వ్యక్తపర్చే స్వేచ్ఛ వుంది"

బిడియస్తులను ఇబ్బంది పెట్టకండి ఒకవేళ వారు నిశ్శబ్దంగా ఉండాలనుకొంటే ఉండనియ్యండి.



చిన్నచిన్న గుంపులలో ''వుపన్యాసములు'' ఇచ్చే విధానాన్ని పాటించకండి. అలా బోధించడానికి ఎంతో అనుభం కావాలి. అలాగే పెద్ద సంఖ్యలో సభ్యులున్నప్పుడే ఆ పద్ధతి సరిపోతుంది. క్రొత్త కాపరులు, అది కూడా పిన్నవయస్కులైనవారు ప్రసంగించే అవకాశం వస్తే సాధారణంగా అహంకారంలో పడిపోతారు; తిడతారు, మొండిగా పట్టుబడతారు, గమ్మత్తుయిన నియమాలేర్పరుస్తారు.

దేవుని వాక్యాని నేర్చుకోవడానికి ఒక ప్రభావంతమైన మార్గం ఏమిటంటే బైబిల్‌ను నాటకీయంగా చదవడమే కాపరుల అధ్యయనాలలో చాలా వాటిలోనూ పిల్లలు అధ్యయనాలన్నిటిలోనూ నాటకంగా ప్రదర్శించగల లేదా నాటకీయంగా చదవగల బైబిల్ కథ కనీసం ఒకటైనా వుంటుంది. ఆ కథలోని సంభాషణలను శిక్షణార్థులు చదవవచ్చు లేదా అభినయించవచ్చు. ఉదా. కథకుడు తప్పిపోయిన కుమారుని కథను చదవవచ్చు (లూకా 15:11–32) వ్యక్తుల మధ్య సంభాషణలు తప్ప! ఆ తర్వాత ఇతరులు తండ్రి, చిన్న కుమారుడు, పెద్ద కుమారుడు మరియు సేవకుని మాటలను సంభాషణలుగా పలుకవచ్చు.

ఆరాధన సమయంలో చిన్నచిన్న నాటికలు లేదా రూపకాలు ప్రదర్శించడం మంచిది. బైబిల్ సత్యాలను నాటికలుగా ప్రదర్శించినప్పుడు వాటిని ప్రజలు బాగా అర్థంచేసుకొంటారు మరియు జ్ఞాపకం ఉంచుకొంటారు. వారే ఆ నాటకంలో నటిస్తే ఇంకా బాగా జ్ఞాపకం ఉంచుకొంటారు.

సుదీర్ఘమైన అభ్యాసం అంటే రిహార్సల్స్, మరియు నగలు, వస్త్రాలు మొదలైనవి అవసరమైన కథలను ప్రదర్శించకండి. లేదా ఏ కథనైనా అవేవీ అవసరములేని పద్ధతిలో ప్రదర్శించడానికి ప్రయత్నించండి. అలా అట్టహాసంగా ప్రదర్శించినట్లయితే అందరి దృష్టి వారి నటన మరియు అలంకరణల మీదనే నిలుస్తుందిగానీ బైబిల్ సత్యంమీదకాదు.

నటిస్తున్నవారు పెద్దవారు లేదా పెద్దలైతే తమ సంభాషణలను కంఠస్థం చేయనవసరంలేదు కేవలం తాము చెప్పవల్సిన మాటల భావాన్ని గుర్తుపెట్టుకొని దానికనుగుణంగా సంభాషణలు చేప్తేచాలు. ఉదా : తప్పిపోయిన కుమారుని కథను నాటికగా ప్రదర్శిస్తునట్టయితే కథకుడు ఆ కథను సంక్షిప్తంగా చెప్పవచ్చు లేదా చదివివినిపించవచ్చు. తర్వాత "తప్పిపోయిన కుమారుడు ఏమంటున్నాడో వినండి" అనాలి. అప్పుడు ఆ పాత్రధారి తన స్వంత మాటలలో సంభాషణలు చెప్పాలి. ఇద్దరు పిల్లలు కలిసి కొవ్విన దూడ పాత్రను పోషించాలి వారిపై ఒక దుప్పటి కప్పాలి వారు చుట్టూ తిరుగుతూ పశువులు శబ్దంచేసినట్టుగా చేయాలి.

అన్నిటికన్నా ప్రభావవంతమైన ప్రసంగం, చాలా తరచుగా అందరూ ప్రస్తావించే సందేశం ఒకసారి జ్ఞాపకం చేసుకొండి. సముద్రతీరాన ఉన్న జనసమూహానికి బోధించిన తరువాత యేసు తన పంన్నెండు మంది శిష్యులతో కొండమీదికి వెళ్ళాడు. అక్కడ పుల్‌పిట్ (ప్రసంగవేదిక) లేదు, కుర్చీలు లేవు. ఆయనక్కడ కూర్చుండి ప్రజలతో సన్నిహితంగా, ఆత్మీయంగా మాట్లాడాడు. ఆ మాటలే "కొండమీద ప్రసంగం"గా ప్రఖ్యాతిగాంచాయి (మత్తయి 5–7 అధ్యాయాలు).

**మీ ప్రణాళికలిక్కడ వ్రాయండి**

మీ సహవాసం తిరిగి సమావేశమైనప్పుడు మీరేమి బోధించాలనుకొంటున్నారు?

..............................................................................................................

..............................................................................................................

విశ్వాసులందరూ, పెద్దలు మరియు పిల్లలు కూడా దేవుని వాక్యాన్ని అందించడంలో చురుకుగా పాల్గొనేలా చేయడానికి మీరు ఏ పద్ధతులలో బోధిస్తారు?

..........................................................................................................................

## మార్గదర్శక సూత్రం – 11. క్రొత్త కాపరులను దేవుని వాక్యానుసారంగా పంపించండి



క్రొత్త కాపరులను దేవుని వాక్యానుసారంగా పంపించాలంటే వారి మీద చేతులుంచి దేవుని అనంతమైన శక్తి కొరకు ప్రార్థించాలి.

వారికి 1 తిమోతి 3:1–7లో సూచించబడిన లక్షణాలుండాలి. దానిలో ఒకటి, వారు అప్పుడే క్రొత్తగా విశ్వాసంలోకి వచ్చినవారై యుండకూడదు. వారిని కాపరులుగా నియమించే ముందు వారు తమ్మునుతాము ఋజువుచేసుకోవాలి.

కొన్ని సంఘాల వారు బైబిల్ కాలేజీలలో థియాలజీ చదివిన యువకులను సంఘాలకు కాపరులుగా నియమిస్తారు, ఒకవేళ వారు సమాజంలో గౌరవం లేనివారైతే, వారు తమనుతాము ఋజువు చేసుకోలేరు కూడా.



మనుషులు మరియు వారు ఏర్పరచిన నియమాలను పాటించడం మరియు వాక్యం ఉపదేశించిన నియమాలను పాటించకపోవడం చెడుఫలితాలను కలిగిస్తాయి.

ఈ రెండు పొరపాట్లు దేవుని బిడ్డల జీవితాలలో దుఃఖాన్ని, వేదననూ కలిగిస్తాయి.

మీరు చేతులుంచి దేవుని సేవకు ప్రత్యేకపర్చే లక్షణాలు లేనివారికి కూడా క్రొత్త నాయకులుగా శిక్షణనివ్వవచ్చు. ఎందుకంటే శిక్షణలేకుండా వారెప్పటికీ ఆ స్థాయికి రాలేరు. ఒక మంచి అనుభవజ్ఞుడైన కాపరి శిక్షణలో వారు తమ కుటుంబాలను మరియు చిన్న చిన్న సహవాసాలను నడిపిస్తూ కాపరులుగా తమ విధులు నిర్వర్తించగలరు. శిక్షణ పొందకముందు మరియు కాపరులుగా అర్హత సాధించకముందు వారిని అధికారికంగా కాపరులుగా నియమించకూడదు గానీ తాత్కాలికంగా శిక్షణ పొందవల్సిన కాపరులుగా నియమించవచ్చు.

**మీ ఉద్దేశాలు ప్రణాళికలు ఇక్కడ వ్రాయండి**

మీరు శిక్షణనిస్తున్న వారిలో ఎవరు సేవకు పంపబడడానికి సిద్ధంగా ఉన్నారు?

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................